తెలుగుదేశం విషయంలో ఇక్కడా స్పష్టంగా విజయం గ్యారంటీగా కన్పిస్తున్న మండలాలు దాదాపు 13 వరకు లెక్కతేలుతున్నాయి. గత అసెంబ్లీ ఎన్నికలలో గూడూరు డివిజను మొత్తంలో కాంగ్రెస్‌కు కాసింత చోటుకూడా దొరకలేదు, జిల్లా ఉత్తరభాగంలో అధికభాగం తెలుగు దేశాన్ని బలపర్చి తిరస్కరించారు. కాని ఈసారి అతిరిక్తి పునరావృతమయ్యేట్లు లేదు.

తెలుగుదేశం భాగం అనుకుంటున్న మండలాలు ఉదయగిరినుంచి సూళ్ళూరు పేటవరకు చెరకుముక్కలుగా విస్తరించి వున్నాయి.

గూడూరు డివిజనులో కోట, చిట్టమూరు మండలాలు తెలుగుదేశం కే వదులుకోవాలని ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం ఏమీ వుండదు. వెలుపలికి ప్రాబల్యం కలిగిన మండలాలనే కాదు, వారు ప్రతిష్ఠాత్మకంగా, జీవన్మరణసమస్యగా తీసుకుని పోరాడే ఇవి. అందులో నూ 'పేరెంచుకోవాలని పేరుకుడు ఎరగని' మార్కండేయనాయుడుపట్ల ఓటర్లలో సానుభూతికూడా పెరుగుతుందని వినికిడి! అది ఒక ప్లస్ పాయింటైనప్పుడు ఫలితం వేరొకరకంగా వుండడానికి ఆస్కారమేముంటుంది?

సూళ్ళూరుపేటనుకూడా నిజానికి ఈ రెండింటి సరసన చేర్చుకోవలసింది. కాని వేనాటి పోరదుల వ్యాపార తప్పిదాలు, అందరికై పోషించే మందీమార్బల పొరపాట్లు కొంత వ్యతిరేకతను తెచ్చి పెడుతున్నాయి. అయితే ద్రవ్యాన్ని ద్రవంగామార్చి వారుణవాహినితో కలగలిపి వెల్లువగా పారించగల సమర్థులు వారు చివరి నిముషంలో వారి ధన మంత్రం పారితే ఏమౌతుందో కొందరి ఆశ కావి....

వద్దుల వేణుగోపాలరెడ్డి అలిగేనంటే చిల్లకూరు మండలంలో పరిస్థితులు వేరుగా వుండేవిగాని, ఆయన అసంతృప్తిని మనసులోనే అణగద్రొక్కుకుని పనిచేస్తుండడంతో ఇక్కడా తెలుగుదేశం బలంగా కన్పిస్తూంది.

కాంగ్రెస్ అభ్యర్థుల బలహీనతలు మనుబోలు, తోటపల్లి గూడూరు మండలాలలో తెలుగుదేశానికి అనుకూలతలను సృష్టించినట్లున్నాయి.

పెన్నానదికి పడమటివైపు చూస్తే పచ్చజెండా రెపరెప స్పష్టంగా కన్పించే మండలం- ఆత్మకూరు. కాంగ్రెస్ గెల్పుకోసం మనసుపెట్టి పనిచేసే నాయకత్వం లేకపోవడమే ఇందుకు కారణం. మంత్రి చెలికానిమండలంలో కొడవలూరులో పెళ్ళకూరు కుటుంబం యావత్తు ఒక్క అవకాశమూ విస్మరించకుండా శ్రీరంగారెడ్డిపై యుద్ధం ప్రకటించివుంది. ఫలితం ఎట్లావుంటుందో చూడాలి. దాన్ని దాటి పైకిపోతే కావలిలోకూడా వీరికి అనుకూల పవనాలు వీస్తున్నాయి. అభ్యర్థిత్వ నిర్ణయంలో అనవసర జాప్యం, గందరగోళం కాంగ్రెస్‌ను బాగా బలహీన పర్చాయని అంటారు. అభ్యర్థికున్న మంచిపేరుతో కలిగిరిలో తెలుగుదేశం బలం పుంజుకుంటూంది.

దుత్తలూరుకు ఈరోజే తమ పునీర కట్టియవచ్చునని జనవాక్యం, వరికుంటపాడు, సీతారామపురాలలోకూడా తెలుగుదేశం గాలి జోరుగా వీస్తున్నదట.

* * *

స్పష్టంగా చెప్పలేనివి వున్నాయి: -కలిగిరి, దగదర్తి, వంగం, ఆత్మకూరు, అనంతసాగరం, పొదలకూరు, గూడూరు ....వగైరా వగైరా. ★

శ్రీ రాజరాజేశ్వరీ నమః

కృతజ్ఞతలు

శ్రీ సత్యసాయి నాట్యమండలివారి నవమ వార్షికోత్సవ సందర్భమున

నా కుమార్తె వివాహమునకుగాను ఆర్థిక సహాయ మందించిన గౌ॥ శ్రీ పెళ్ళకూరు రామచంద్రారెడ్డిగారికి, కోవూరు సర్పంచ్ శ్రీ దవనం వెంకటేశ్వర్లుగారికి, 'రుక్మిణీ కళ్యాణం' రచయిత మధు కవి శ్రీ శేర్లవల్లి వెంకటేశ్వర్లుగారికి ఇతర కళా సంస్థలకు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనములు సమర్పించుకొనుచున్నాను

-బి. జయరామాచారి

సౌత్ ఆములూరు గ్రామపంచాయతి

టెండరు నోటీసు

1987 సం. వను సౌత్ ఆములూరు గ్రామ పంచాయతి వీధి దీపములకు ఈ క్రింద తెలుపబడిన సామానులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు 5 3 87 తేది లోగా కోరబడినవి.

ట్యూబ్‌లైట్లు బల్బులు. వైరు లు, స్టార్టర్లు

23.2.87 సర్పంచ్

తెలుగింటి ఆడపడుచులకు సదవకాశం

మురళీకృష్ణ స్కూల్ ఆఫ్ నర్సింగ్

(Recognised by the Govt, of A. P.)

సుజాతమ్మ కాలనీ. దర్గామిట్ట & వేదాయపాళెం బస్టాండు-నెల్లూరు-4

స్టాఫ్ నర్సు ట్రైనింగ్ కోర్సు - 3½ సం.లు

అర్హత : 1. O. C. లకు 17-25 సం. వరకు
2. B. C. లకు 17-28 సం. వరకు
3. S. C; S. T. లకు 17-35 సం. వరకు

ఎస్. ఎస్. సి. పాస్ అయిన విద్యార్థినులకు ప్రాధాన్యత ఇవ్వబడును పై కోర్సునందు చేరగోరు స్త్రీ అభ్యర్థినులు రు. 15/- లు M.O. చేసిగాని స్వయముగాగాని దరఖాస్తు పొందవచ్చును దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేదీ 15.3.87 వివరములకు పై అడ్రసువారిని సంప్రదించండి. గమనిక: ఎస్. ఎస్. సి. పాస్ అయినవారికి చివరి అవకాశము

డా. నిర్మల బి. ఎస్‌సి., (నర్సు) ప్రిన్సిపాల్

సి.హెచ్. గోపాల్ సెక్రటరీ/కరస్పాండెంట్.

మా ఇతర సంస్థలు:

మురళీకృష్ణ M. P. H. స్కూల్.

మురళీకృష్ణ రెసిడెన్షియల్ స్కూలు.

సింహపురి వైద్య సేవాసమితి - నెల్లూరు

జయభారత్ హాస్పిటల్ భవన నిధి నిమిత్తం నడుపుతున్న

డొనేషన్ - కమ్ - బెనిఫిట్ స్కీం డ్రా

శ్రీరామనవమి ***7.4.1987*** తేదీకి

వాయిదా వేయడమైనది. అందరు గమనించకోరుతాము

వంట మనిషి కావలయును

గూడూరు పట్టణములో ప్రఖ్యాతిగాంచిన కంపెనీ గెస్ట్‌హౌస్ నందు పనిచేయుటకు మగ వంటమనిషి కావలెను. అవివాహితులైనవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. వివాహితులైన యెడల ఎలాంటి బాదరబందీ కలిగి వుండరాదు. ఆసక్తికలవారు అన్ని వివరములతో ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించవలెను.

వై. సంజీవరెడ్డి 28/333 వరదానగర్ - గూడూరు.



ఉత్తరక్రియలు

●

మా తండ్రి

పెళ్లకూరు గోపాలకృష్ణారెడ్డిగారు

23-2-87 తేది స్వర్గస్థులైనారు

వారి పెద్ద కర్మ

5-3-87 తేది గురువారం రామన్నపాలెంలో మా స్వగృహమున జరుగును.

-పెళ్లకూరు భాస్కరరెడ్డి,
,, రవీంద్రనాథ రెడ్డి.

OPENING SHORTLY

CLASSIC

BAR & RESTAURANT

Upstairs, Pinakini Super Market

TRUNK ROAD - NELLORE-1

పినాకినీతీరం

(ఆవ పేజీ కొనవ)

నుచ్చిలయింది; దాదాపు పుష్కరాన్ని కల్పించింది; జిల్లాలో కాంగ్రెసుకు పునర్వైభవం ప్రసాదించింది; పరాకారం కొరవిన ఓట్లంతా భవానిని దారాపూర్తిగానిలాగ కార్తవరెడ్డి కారణం తెలియడుగాని మండలం ఎన్నిక పార్టీ పనేనాటికాంగ్రెస్ గారిలోలమనేది; తెలుగుదేశం చిన్నికంగా ప్రయత్నం మొదలుపెట్టిన కాంగ్రెస్ దాదులో పరిణామాలు, ఎగిగినవాళ్ళు కాబట్టి ఆయనకిది అసాధారణం కాకపోవచ్చు గాని, పరను నొప్పించరాని ఇది వరయం కాదుగదా!

పెళ్ళకూరి రెడ్డి అభ్యర్థిత్వాన్ని కోరలేదు; ఆయనకంగా లిఖించినట్లని పించి. అంతలోనే ఎగిరిపోయి ఆయనకు ప్రత్యక్షంగంగళ్ళించింది రామోహన రెడ్డిగారికి రెడ్డిగా కాదంటే వుద్దేశ్యమే లేదన్నారు; దాని ఆయన అభ్యర్థి అనిపించారు, ఆయన దామినేషన్ వేయ బోతున్నారనుకున్నారు; చివరి నిమిషంలో ఆయన మారిపోయింది దీనికి ఆయనా, ఆయన ఎనుయాయులూ అవమానంగా భావించడం సహజం. అభ్యర్థుల నిర్ణయంలో తామా నాయకులకాలు పాటు మానసికంగా వరణం అవలంబించడం జరిగివుండాలి. అభ్యర్థుల ఆభ్యర్థిత్వాల విషయంలో వ్యయంగా ఆలస్యంగాలు అవలంబించడం పొరపాటుగా ఒకటి రెండు చెప్పి. ఇప్పుడు మళ్ళా ఆ ప్రశ్నలు వేసుకుంటే ఆ ఫలితాలు ఇంతకంటే భిన్నంగా వుండవు. ఈ ఎన్నికలో ఆ ఒక్కటి ఆ ఒక్కటి ఆ ఒక్కటి

ముఖాముఖిగా 15 మంది- బహుముఖ పోటీలో 31 మంది!

మండల ప్రజాపరిషత్తు ఎన్నికలలో, ఉపసంహరణలగడువు తీరి 136 మంది అభ్యర్థులు నికరంగా రంగంలో నిల్చారు. వీరిలో కాంగ్రెస్ 46, తెలుగుదేశం 43, బి జె పి 9, సి పి ఐ 4 సి పి ఎం 3 అభ్యర్థుల లెక్కన నిల్చారు. 31 మంది స్వతంత్ర అభ్యర్థులుకూడా పోటీలో వున్నారు.

19 మండలాలలో ముఖాముఖి పోటీ ఏర్పడింది 20 మండలాలలో త్రిముఖ పోటీలు జరుగనున్నాయి. తక్కిన వన్నీ బహుముఖ పోటీలే!

రంగంలో నికరంగా నిల్చిన అభ్యర్థుల జాబితా మండలాల వారీ ఇదీ!

సూళ్ళూరుపేట

బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి (కాం) వేనాటి మునిరెడ్డి (తెదే) మోదుగుల పార్థసారథి (సి పి ఐ)

తడ

ఎ. గురుమూర్తి (కాం) బొమ్మ మండరయ్య (తె దే)

దొరవారిసత్రం

వగిలాల వెంకటయ్య (కాం) కట్ట గుంట రత్నయ్య (తె దే)

పెళ్లకూరు

ఎస్ కోటేశ్వరరావు (కాం) బత్తిన రత్నయ్య (తెదే) కె. రామకృష్ణయ్య (బిజెపి)

నాయుడుపేట

చదలవాడ కృష్ణమూర్తి (కాం) ఎం. వి. రాఘవరెడ్డి (తె దే)

గూడూరు

బి. సిద్ధారెడ్డి (కాం) సి. విజయ మోహన్‌రెడ్డి (తెదే) సి. చిన్నయ్య(నస)

చిల్లకూరు

జి రమణయ్య (కాం) వై వెంకట సుబ్బయ్య (తె దే) ఎం పుల్లయ్య (నస)

వాకాడు

కాటంరెడ్డి పిచ్చిరెడ్డి (కాం) నన్నా రెడ్డి శ్రీనివాసులురెడ్డి (తె దే)

ఓజిలి

పి. సుబ్బరాయుడు (కాం) పి పెంచ లయ్య (తె దే)

కోట

సారంగం మోహనరావు (కాం) పి సుబ్రామయ్య (తెదే)

చిట్టమూరు

దువ్వూరు హనుమంతరామిరెడ్డి(కాం) గణవర్తి మార్కండేయులునాయుడు (తె దే) పల్లిపిరి బ్రహ్మం (నస)

సైదాపురం

మన్నారపు సిద్ధయ్య (కాం) పి. వెంకటవరసింహప్రసాద్ (తెదే)

వెంకటగిరి

నెలికం శంకరరెడ్డి (కాం) సత్యనారాయణరెడ్డి (తె దే) వేమవరపోయిన శ్రీనివాసులు (నస)

డక్కిలి

వెంకటసన్యాయి వెంకటరమణయ్య (కాం) కె శంకరమోహన్ (తె దే)

బాలాయపల్లె

పి సుబ్బయ్య (కాం) ఎం. పెంచ లయ్య (తె దే) డి. గంగాధరం (నస) సి. బంకయ్య (నస)

రాపూరు

మేరిగ రామకృష్ణయ్య (కాం) పి. చంద్రశేఖరయ్య (తె దే)

> మండల ఎన్నికలలో 136 గురు అభ్యర్థులు నికరంగా నిల్చారు.

పొదలకూరు

రావెల వెంకయ్యగౌడ్ (కాం) కాకాణి రమణారెడ్డి (తెదే) నారాయణ (నస)

చేజర్ల

కొమ్మి లక్ష్మయ్యనాయుడు (కాం) బొంతల రామానాయుడు (తె దే) రామినేని పెదపెంచలయ్య (నస)

నెల్లూరు రూరల్

పోతల వెంకట కృష్ణారెడ్డి (కాం) బి. రమణయ్య (సి పి ఎం) పసుపుల దశరథరామయ్య (సి పి ఐ) కె. శ్రీధర్‌రెడ్డి (బి జె పి) కె. సుబ్బారాయుడు (నస).

ఇందుకూరుపేట

బెజవాడ రామచంద్రారెడ్డి (కాం) బి. రామానుజులురెడ్డి (తె.దే) పట్టాభి వేణాచలం (సి పి ఐ)

తోటపల్లిగూడూరు

బి భాస్కరయ్య (కాం) బి గోవిందయ్య(తె. దే) కె శ్రీనివాసులు (బిజెపి)

ముత్తుకూరు

నేదూరెడ్డి వెంకటకృష్ణారెడ్డి (కాం) ఈదూరు రామమోహన్‌రెడ్డి (తె దే) బాదూరు శేషయ్య (నస)

వెంకటాచలం

ఉటుకూరు ఆదిమూర్తి (కాం) గావలి మీరయ్య (తె దే) పి రాజశేఖరం(నస) మొద్దు రామయ్య (నస)

మనుబోలు

పి. కృష్ణయ్య (కాం) ఎ బాలచంద్ర ప్రతాప్ (తె దే) ఎం పుల్లయ్య (బిజెపి)

కోవూరు

వీధి రాములు (కాం) పోట్లూరు సుబ్రహ్మణ్యం (తె దే) యాకసిరి రామకృష్ణయ్య (బిజెపి) కవరగిరి కొండయ్య (సిపిఐ) మేకల శంకరయ్య (నస)

కొడవలూరు

పెళ్ళకూరు ప్రభాకరరెడ్డి (కాం) కోడూరు శ్రీరంగారెడ్డి (తె. దే) బి శివకుమార్‌రెడ్డి (నస) కోలగట్ల నాగులు(నస)

విడవలూరు :

మాలచవు రామయ్య (కాం) ఏకొల్లు సుజాత (తె దే) తేగా దయారత్నం (సి పి ఎం-ఓంగార్)

అల్లూరు :

ఆరిపూడి సుబ్రహ్మణ్యం (కాం) కలవల వెంకటరత్నం (తె దే) పి సుబ్బయ్య (నస)

బుచ్చిరెడ్డిపాలెం :

మేనకూరు రాధాకృష్ణారెడ్డి (కాం) పి వెంకురెడ్డి (సి పి ఎం) కె రామచంద్రారెడ్డి (నస)

సంగం

బి చినగోపాలరెడ్డి (కాం) పి. చినవెంకురెడ్డి (తె దే) బి వి కృష్ణారెడ్డి (నస)

దగదర్తి :

వేముల ఆదిశేషయ్య (కాం) బొట్టా ఆదినారాయణ (తె దే)

బోగోలు :

కె గోపాలరెడ్డి (కాం) పి. శ్రీరాములు (సి పి ఎం) వై సుందరమూర్తి (నస) డి రామయ్య (నస)

కావలి :

బూచి మల్లయ్య (కాం) నాయుడు రాంప్రసాద్ (తె దే)పి రాజయ్య (నస) పి పెదగోవిందు (నస)

కలిగిరి :

ఎం వెంకటరామిరెడ్డి (కాం) వి బలరామిరెడ్డి (తె దే)

కొండాపురం :

వి ద్రౌపదిదేవి (కాం) పి నారాయణమ్మ (తె దే) కె తారాబాయి (నస)

జలదంకి :

డి జయచంద్రారెడ్డి (కాం) బి. దశరథ రామరెడ్డి (తె దే) వి. రమణారెడ్డి (నస)

ఉదయగిరి :

ఎస్ కె షబ్బీర్ (కాం) అబ్దుల్ ఖాదర్ (తె దే) ఎం వెంకటరెడ్డి (బిజెపి) ఎస్ శివపాలు (నస)

సీతారామపురం

బైసాని స్వర్ణలత (కాం) కె వెంకట సుబ్బమ్మ (తె దే)

వరికుంటపాడు

మెరుపాటి సరోజనమ్మ (కాం) మంకర నాగేశ్వరి (తె. దే) కార్యేటి రమణమ్మ (బిజెపి)

మర్రిపాడు

ఎం వి. నారాయణరెడ్డి (కాం) ఎం. రామయ్య (తె. దే)

దుత్తలూరు :

కె రాజ్యలక్ష్మి (కాం) కె అవనాయమ్మ (తె దే)

వింజమూరు

గణతం బాలకృష్ణారెడ్డి (కాం) తిప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి (తె. దే)

ఆత్మకూరు :

ఇందూరు యానాదిరెడ్డి (కాం) అల్లారెడ్డి కృష్ణారెడ్డి (తె దే) సి. హెచ్. వెంకటరమణయ్య (బి జె పి) కె. మధుసూదన రెడ్డి (నస) ఆర్. మాలకొండయ్య (నస)

అనంతసాగరం :

ఎన్. వెంకటరాజు(కాం) కె పిచ్చయ్య (తె దే) డి సుబ్బరాయుడు (బిజెపి)

అనుమసముద్రంపేట

జి. వెంకటేశ్వర్లు (కాం) కె శేషులు (తె దే) వి అర్జునరావు (నస)

కలువాయ

డాక్టర్ బి గోపాలరెడ్డి (కాం) డి. పెంచలవరసారెడ్డి (తెదే) ఎం. రామకృష్ణారెడ్డి (నస) ★

ఇల్లు - ఇళ్ళ ప్లాట్లు అమ్మకం

గూడూరులో మాలప్పనగర్‌కు ఎగువగా టీచర్స్ కాలనీ ప్రక్కన డోరు నం. 302/3 గల ఇల్లు మరియు ఇండ్లప్లాట్లు అమ్మబడును.

వివరములకు :

ఎస్. సిద్దారెడ్డి
16/1040 రాగటోట,
నెల్లూరు. ఫోన్: 6255.

రామమోహనరాజు
రాఘవేంద్ర మెడికల్స్
కుమ్మరవీధి, గూడూరు

జిల్లా వార్తలు

(14 వ పేజీ తరువాయి)

పి తద్మావతి (నెల్లూరు): పి. వెంకు లక్ష్మి (తిరుపరపాడు) పి రామ చంద్రయ్య (సైదాపురం) లలిత, జానపద, సినిమా సంగీతాల్లో ప్రథమ బహుమతులు పొందారు.

ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఘంటసాల వెంకటేశ్వరరావు కుమారుడు శ్రీ వెంకటరత్నకుమార్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు, శ్రీ కె వి. రాజు బహుమతి ప్రదానంచేస్తే మిత్రమండలి అధ్యక్షుడు శ్రీ బి. కృష్ణయ్య సభకు వందనాలు చెప్పారు

కాన్పు చెయ్యలేని ఆత్మకూరు ఆసుపత్రి

గంగకట్ల చినపెంచలయ్య అనే ఆయన నిండుగర్భవతి అయిన తన భార్యను కాన్పుకోసం ఆత్మకూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్తే, డాక్టరమ్మ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్ళమని సలహా ఇచ్చిందట

ఎంత కుంచించుకుపోయిందో కదా!

సర్పంచ్ ఖాతాలో 'వేలం డబ్బు'

ఆత్మకూరు తాలూకా కావలి యడవల్లి చెరువు లోతట్టులో కరకంప చెట్లను ఇటీవల వేలం వేస్తే 33 వేల రూపాయల దాకా గిట్టిందట. ఆ డబ్బుతో శ్రీరామాలయానికి మండపం కట్టించాలని అనుకొని ఉన్నామనీ; సర్పంచ్ అయితే రామయ్య ఆ డబ్బులు ట్రెజరీలో సొంత ఖాతాలో వేసుకొని తన ఆధీనంలోనే ఉంచుకున్నాడనీ, గ్రామ మాజీ మునసబు అయితా వెంకయ్య ఫిర్యాదుచేశాడు

కోడూరు టీచర్ల ఎన్నిక

తోటపల్లిగూడూరు మండలంలోని కోడూరు కేంద్ర ఉపాధ్యాయ సంఘం నూతన కార్యదర్శిగా శ్రీ వేణుగోపాలరావు ఎన్నికయ్యారు.

కావలి గ్రంథావిష్కరణ

కావలి గీతామందిరంలో ఇటీవల డాక్టర్ ఎం. వెంకటనారాయణశర్మ రాసిన 'తత్వసంగ్రహ' అనే సంస్కృత గ్రంథాన్ని శ్రీ కేసరి సుందరరామశర్మ ఆవిష్కరించారు.

అతిగతిలేని తీరప్రాంతాలు

జనకపల్లె చుట్టుపక్కలవున్న సముద్ర తీర ప్రాంతాలు అనాదిగా దిక్కుమొక్కు లేకుండా పడివున్నాయి. వేలాది జాలరుల కుటుంబాలు నివసిస్తున్న కుద్రుకట్టపుపాలెం, పట్టు, పాతపాలెం, కాటిరెడ్డిపాలెం, కరపాలెంవంటి ఎన్నోకుగ్రామాలు సరిగా చేపలు పట్టుకునేందుకు పడవలేక, నీటివసతి, రోడ్డు, కరెంటు తదితర సౌకర్యాలులేక అంధకారంలో మగ్గిపోతున్నాయి కనీసం అత్యంతావశ్యకమైన ఆస్పత్రికూడా లేకపోవడంతో జాలర్లు అనేక కష్టనష్టాలకు గురవుతున్నారు.

జాలర్ల గోడు, సముద్రపుహోరులా ప్రభుత్వాధికారులకు శ్రవణపేయంగా వుంటేమో!

జనవాణి

(3 వ పేజీ తరువాయి)


పాలెంవరకు వరుస్తున్న బొన్‌బస్సులను ఈ గుడిదాకా పొడిగిస్తే అందరికీ అనుకూలం అక్కడొక బస్‌షెల్టరు నిర్మించవలసిన అవసరంకూడావుంది. దేవాలయ పాలకవర్గం, ఆర్టీసి అధికారులు ఈ వసతుల కల్పనకు కృషిచేయాలి.

నెల్లూరు -భట్టారం పట్టాభిరామయ్య

ఉదయగిరి బస్సు అసౌకర్యం

ఉదయగిరి నియోజకవర్గంలోని మండలాల ప్రజలు నెల్లూరుకు వెళ్ళి తిరిగి రాత్రికి తమ మండల కేంద్రం చేరడానికి తగిన బస్సు సౌకర్యం లేదు, దీనివల్ల ఈ గ్రామాల ప్రజలు పలు ప్రయాసలకు గురౌతున్నారు. ఆర్టీసిఅధికారులు నెల్లూరు డిపోనుంచి సాయంత్రం 6 గంటలకు ఉదయగిరికి బస్సు ప్రారంభించాలి, ఆత్మకూరునుంచి బయల్దేరే సీతారామపురం బస్సును దస్సిగుంటపేటవరకు, కావలినుంచి కదిలే బస్సును పెద్దిరెడ్డిపల్లెవరకు పొడిగించాలి. ఆర్టీసి డిపో మేనేజరు ఈ సూచనలను పరిశీలించాలని మనవి.

ఉదయగిరి -ఎం. రాజమోహన్‌రెడ్డి ఎం. ఎల్. ఎ. బి ఎ.



గొప్ప అవకాశం

ప్రభుత్వోద్యోగులు సులభమైన వాయిదా పద్ధతిలో

కోణార్క్ కలర్ టి. వి. ని

ఇప్పుడు తగ్గింపు రేట్లకే పొందండి.

స్టాకు ఉన్నంతవరకే ఈ అవకాశము.

ఆథరైజ్డ్ డీలర్లు & డిస్ట్రిబ్యూటర్లు:

సమ్‌థింగ్ స్పెషల్

పినాకిని సూపర్ మార్కెట్
ట్రంకురోడ్-నెల్లూరు ఫోన్ : 6669

వివాహాది శుభకార్యాలకు సరసమైన ధరలలో వీడియో తయారుచేయబడును.

బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అత్యుత్తమైనది ఆలసట, నీరసం, ఆయాసము లైంగిక బలహీనత తగ్గించి శీఘ్ర శక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి కలిగించును. 200 గ్రాముల సీసా రు. 20 లు. మాచే తయారైన ఔషధములు అన్ని మందులషాపులలో దొరకును.

జనార్దన ఆయుర్వేద ఫార్మసీ 4,607 [illegible] నెల్లూరు

నెల్లూరు సబ్ కోర్టులో

S. C. 123 of 85

[illegible] -వాది

1 [illegible] వెంకయ్య వగైరాలు -ప్రతివాదులు

To.

[illegible] వెంకయ్య

S/o, [illegible] పోట్లపూడి

నెల్లూరు తాలూకా [illegible]

— నోటీసు —

పై నెంబరు దావాలో విచారణ జరిగే తేదీ 18-3-87 తేది పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకో వలసినది. లేనిచో మీ పై ఏకపక్షముగా తీర్మానించబడును.

-యం రవీంద్రరెడ్డి అడ్వకేటు

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్లు, వగైరాలకు మీరు ఇచ్చినవెంటనే మా

ఆటో జెరాక్సునందు

విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడినప్పటికి, జనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్

రాధాకృష్ణ థియేటరు ఎదురు-నెల్లూరు

గ్రామ్స్: జెరాక్స్ ఫోన్: 3649

జాతకములు- ముహూర్తములు

జాతకములు వ్రాయుట, చెప్పుట, వివాహ ముహూర్తములు శంకుస్థాపన గృహప్రవేశము ముహూర్తములు పెట్టబడును

మంత్ర యంత్రములు

వాస్తు సరిలేనిండ్లకు వాస్తుదోషం గలిండ్లకు. కట్టి 30 సంవత్సరాలైన అయిన ఇండ్లకు మన్త్ర యంత్రములు [illegible] దోష నివృత్తి [illegible] వివరములకు

సపతి (శిల్పి - సిద్ధాంతి)

శ్రీ [illegible] I.T.I. [illegible]

రంగనాయకులపేట-నెల్లూరు.

అత్యుత్తమమైన మోడల్లు

సుగుణా

మిషన్లకగల పంపుసెట్లు

సుగుణా

Phones:5189, Res:5152

M/s. [illegible] ఇంజనీరింగ్ [illegible]

[illegible] నెల్లూరు-1

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా రు. 50.00

ఆరు నెలలకు 26.00

ఎలక్షన్

పబ్లిసిటి సెంటర్

అన్ని పార్టీలవారి గుర్తులు, గోడ స్టెన్సిల్సు బ్యానర్లు, జండాలు, బ్యాడ్జీలు తయారైవున్నవి.

ఇందిరమ్మ, ఎన్.టి.ఆర్, రాజీవ్ గాంధీ [illegible] చిత్రాలు తయారైవున్నవి వెంటనే కలవండి, సంప్రదించండి:

మణి ఆర్ట్స్ Regd. UNIT

సంతపేట [illegible] 4వ మిద్దె

నెల్లూరు, ఫోన్: 4592

40 సం॥ గా [illegible] కళాత్మకంగా రూపకల్పనచేయుచున్న సంస్థ

సవరణ

20-2-87 జమీన్‌రైతు 7వ పేజీ 5వ కాలంలో ప్రకటించిన విజ్ఞాపన పూర్వక శ్రీ త్యాగరాజ స్మరణోత్సవసభ ప్రకటనలో స్థానిక సంగీత విద్యాంసుల విరుపమును 28-3-87 లోగా అప్లికేషన్లు పంపుకోవలెను [illegible] ప్రకటించియున్నాము. దానిని 28-2-87 లోగా అని సవరించుకో మనవి

డా. వై. వెంకటేశ్వరశాస్త్రి

కార్యదర్శి

వెంకట్రామాపురం, నెల్లూరు

In the court of Prl. Munisif Magstrate, Tenali

O. S. 392/1981

E. P. 67/1985

పినపాటి వరాలియల్ -డి.హో.

1. కంటిటి నాగమ్మ మరణ మరియమ్మ (Died)

2. కంటిటి రంగయ్య -జె.డి.లు

డి.హో. తరపు వేలం ప్రకటన

ఈ దిగువ పేర్కొను దావాలో జె.డి. ఆర్పు దాఖలు స్థిరాస్తిని పైకోర్టువారి సమక్షమున 5-3-87 తేది ఉదయం 10-30 గంటలకు పైకోర్టునందే వేలం వేయబడును. కావలసినవారు సదరు వేలంలో పాల్గొని పాడుకొనవచ్చును,

వేలం కాబోవు స్థిరాస్తి వివరం

గుంటూరు డి. తెనాలి సబ్ డి [illegible] [illegible] తెనాలి మునిసిపల్ 11వ వార్డు 7వ [illegible] T S.No.657/7 లో 0 72 [illegible] 44½ [illegible] 45 [illegible] 44½ [illegible] 45 [illegible] 0-02 [illegible] 0-01 [illegible] 40.46 [illegible]

డి హో. విలువ: రు 2600/-

అపిసా విలువ: రు 2600/-

[illegible]

-[illegible]

డి హో. అడ్వకేటు.

మిద్దె, పొలం అమ్మకం

[illegible] 44 [illegible] క్రింద 6 అం. పైన 6 అం. మిద్దె రోడ్డుకట్టు నెల్లూరు సంతపేటలోను అమ్మబడును.

వివరములకు

స్వయంపాకుల పట్టాభిరామమూర్తి 10/482 సంతపేట - నెల్లూరులోగాని శ్రీకాంత్ [illegible] గాని సంప్రదించండి.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునదేమనగా [illegible] [illegible] Ward No. 3 Door No. 107 Assessment 123 [illegible] 1/6 వంతు భాగము [illegible] అమ్మదలచినట్లు తెలియుచున్నది. నా సమ్మతి లేకుండా ఎవరు అమ్మినను, కొన్నను చెల్లదు.

[illegible] 243/49 [illegible] 1 [illegible] నెం. 477

ఆదెం శ్రీలక్ష్మమ్మ

కడప జిల్లా జడ్జి కోర్టులో

ఓ. పి. నెం. 63/87

-మైనర్ ఆస్తి విక్రయ విషయము-

బి. వి. సుబ్రమణ్యం -పిటిషనరు

నాహా అరుంధతి -రెస్పాండెంటు

లేటు వల్లంకొండ సుబ్రమణ్యంశెట్టి పెద్దాయనస్తిని మైనర్లుగావుండిన వల్లంకొండ సునంద మరియు వల్లంకొండ సాయికృష్ణ మేజర్ కోర్టు గార్డియను అయిన బి. వి. సుబ్రమణ్యం శ్రీమతి ముప్పగా విజయలక్ష్మి గారికి 1,55,000 వేలరూపాయలకు విక్రయం చేయుటకు అనుమతించవలసినదిగా సదరు కోర్టు గార్డియను, పై ఓ పి దాఖలు చేసియున్నారు పై విక్రయముపై ఎవ్వరికి ఏవిధమైన ఆక్షేపణ వున్న యెడల 20-3-87 తేది ఉదయం 10-30 గంటలకు పై కోర్టునందు హాజరై ఆక్షేపణ వ్రాతమూలకముగా తెలుపవలెను.

పెద్దాయనల- [illegible] బి. కె. ఎం. [illegible] 17/254 [illegible]

—ఎస్. ఆర్. శ్రీరామమూర్తి. అడ్వకేటు-కడప

నెల్లూరు 1 వ అదనపు డిస్ట్రిక్టు మున్సిఫ్ కోర్టులో

I. A. 58 of 87 O. S. 83 of 87

1. [illegible] వగైరాలు —పిటిషనర్లు-వాదులు

1 మైపాటి వేలు వగైరాలు —రెస్పాండెంట్లు-ప్రతివాదులు

ఈ నెంబర్ల పిటీషనర్లు [illegible] గుంట చెరువులో, [illegible] [illegible] [illegible] సదరు గ్రామం [illegible] గడ్డలు [illegible] సరగు [illegible] రెస్పాండెంట్లు ప్రవేశించకుండా వుండు టకు సు పిటిషనర్లు తరపున ఇతర [illegible] తరఫున ఈ దావాను [illegible] [illegible] పిటిషను దాఖలుచేసియున్నందున ఈ విషయంగురించి [illegible] పాలెం గ్రామస్థులు ఎవరికి [illegible] యెడల 2-3-87 తేది పగలు 10 గంటలకు పైకోర్టువారి యెదుట హాజరై కారణము యావతు ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

—ఎన్. శ్రీనివాసులురెడ్డి, పిటీషనరు తరపు అడ్వకేటు

శివారెడ్డి పద్యాలు

ఎన్నికల జోస్యం

ఏది ముంచుకొచ్చెది, ఏపార్టి ఉత్తికొర్త
ఎన్నికల్లో ఫలితమేమవర్తి?
అన్ని తెలుసు మీకు నస్త్రేలడిగేరు
అడుగులోనే, బిగువు ధైర్యం వుంది!

నిజము బయటపెడితే [illegible] ప్రహారమోస్తుంది,
అన్నీ తెలిసిగూడ మిన్నకుంటే
తప్పు రావచ్చెడిగే, తందూర్పగారాడు
దాటితప్పు కవికి తప్పదేరాదు!

చెప్పితీర్తి తెలుగుదేశమ్ము పడిపోర్తి
భారతీయ జనత అర్తిగా
కమ్యూనిష్టుపార్టి కాంగ్రెసు జయభేరి
మ్రోగుతుంది చెప్ప ముక్తసరిగ!

అన్నిపోట్ల మీకు హస్తావిశియ్యంది
ముందిపేరుకేంది మంతలములు,
పెద్దమంతా మీకు చెప్పేది వినుకోండి
వ్యర్థజంఝాటాన్ని పెట్టరాట్టి!

కలసిరాదు తెల్లెస్సుకాంగ్రెసుతో పోటి
కనికిరాదు ముక్తి కరవికోరక
కన్న కల్పిసిన కత్తిరూప్తారాంటు?
ఏదికప్పు? కొప్ప ఎన్నికల్తో?

పిరుకోపి పెంచినారు గాంధీజాతి
నెహ్రూలాంటి గొప్ప నేతలెంద్రో
పెట్టిపెంది అట్టి పెరిగింది కాంగ్రెసు
కల్పతరువు ఎంతోకాలమునకు!

జి.ప. ఛేర్మెన్

(4 వ పేజి తరువాయి)

చెప్పితేసిందని. తనను అవమానంపాలు చేసిందని శ్రీ రాజమోహనరెడ్డి తన బాధను వెంగళరావుగారికి వ్యక్తం చేశారట. తాను సర్దేశపూర్వకంగా ఈపని చేయలేదనీ రాజకీయాలలో కొన్ని సమయాలలో అటువంటివి అనివార్యమవుతాయని, అంతమాత్రాన దురభిప్రాయ పడడంగాని, అవమానంగా భావించడంగాని భావ్యంగాదని వెంగళరావుగారు సౌమ్యంగా సర్దిచెప్పారట. సంజీవరెడ్డిగారు తామంతా కాంగ్రెస్‌అభ్యర్థికే వేస్తామని, కాని ఈ మార్పువల్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని. ఫలితం వేరొక విధంగా అయితే తాముబాధ్యులంకామని. ఆ బాధ్యతంతా వెంగళరావుగారే వహించాలని పట్రేకంగా చుక్కగా తెవరించు కోరడంలో మాట్లాడారని, దాంతో కోప మొచ్చిందేమో బాధ్యతంతా తానే స్వీకరిస్తానని వెంగళరావుగారు గట్టిగా చెప్పారట. ఇంకెవరెవరో మాట్లాడారు: ఏమేమో మాట్లాడారు: రహస్య సమావేశం- ఎవరాలు తెలుసుకునే అవకాశంలేదు, అవ్వ తమూ ప్రచితంకాదు.

జె. కె. అభ్యర్థిత్వ ప్రతిపాదన జనార్దనరెడ్డి నుండిగాని, ఆయన వర్గం వారినుండి రాకపోవడం వెంగళరావుగారే ఆపేరును ఉద్దేశ్యముగా ప్రకటించడం గమనార్హమైన విషయం. జి ప్ర. జ. ఛేర్మెన అభ్యర్థిత్వానికి నామగా చెప్పిన పెళ్ళటారు, రాజమోహనరెడ్డి పేరును వెనక్కు నెట్టి, జె. కె. రెడ్డి పేరును వెంగళరావుగారు ఖాయంచేశారంటే, ఆ విష యంలో ధృఢనైజరి వదలంవిందారంటే అది అతనిఅదృష్టమనుకోవలసినదే.

ఈ మార్పులు చేర్పులు వారంగైరు రోజులపాటు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులను, కార్యకర్తలను 'టెన్షన్' లో, 'సస్పెన్స్' లో పెట్టి చంపాయి. పెరిగిన ఉద్రేకాలు, ఏ విధ వేడిగాలులు క్రమంగా చల్లబడుతున్నాయి. ఈ వాతావరణం నాయకుల మానసాలను ప్రశాంత పరచగలిగితే, గతాన్ని మరచిపోయేటట్లు చేయగలిగితే జిల్లా ప్రజాపరిషత్తుగాని, అధికసంఖ్యాక మండలాలుగాని కాంగ్రెస్‌వే; సందేహంలేదు! ★

పంచాంగం

ఫాల్గుణ మాసం

మార్చి 1 వ తేది నుండి 29 వ తేది వరకు ఫాల్గుణమాసం.

ఫిబ్రవరి తిథి

28 శని అమావాస్య ఉ. 6-44 గం.వ.

పాడ్యమి తె. 4-57 గం. వ.

మార్చి తిథులు

1 ఆది ఫాల్గుణ శుద్ధ విదియ రా. 3-47 గం. వ.

2 సోమ తదియ రా. 3 03 గం. వ.

3 మంగళ చవితి రా. 2-52 గం. వ.

4 బుధ పంచమి రా. 2-59 గం. వ.

5 గురు షష్ఠి రా. 3-50 గం. వ.

6 శుక్ర సప్తమి తె. 5-14 గం. వ.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

ప్రియా సిమెంట్ బంపర్ బహుమతులు



200 బస్తాల కొన్న ప్రతి ఒక్కరూ అర్హులే!

ప్రియా సిమెంట్

పంపిణి:

దేవాలయ ఏజెన్సీస్

డిసెంబర్ 1, 1986 నుండి ఫిబ్రవరి 28, 1987 వరకు

స్టోన్‌హౌస్‌పేట - నెల్లూరు. ఫోన్:4343

ఎన్నికల్లో ఎన్టీఆర్ సినిమాలు!

"విశ్వామిత్ర" ఉద్దేశ్యం బ్లాక్‌మనీ రొటేషనేనా?

(మా మద్రాసు సినీ ప్రతినిధి)

ఇంత హఠాత్తుగా, ఇంగ్లాండ్ నుంచి వచ్చిన "విశ్వామిత్ర" శేషశ్రీకర్ అసలు మూవీనాడే వుంది చిత్రానికి సంబంధించిన వ్యక్తులకి, పెట్టుబడిదారులకి తప్ప, ఇంకెవ్వరికీ తెలీదు. ఇప్పుడు ఈ లోపే "విశ్వామిత్ర" చిత్రానికి కొనుగోలుదారులు ఎగబడ్డమన్న వార్తలు వెలువడ్డాయని ఎన్. టి. రామారావు అభిమానులు కొందరు ఆనందపడుతుంటే, ఇంకొందరు ఇదంతా నేమో అని విస్తుపోతున్నారు. "విశ్వామిత్ర" చిత్రం తిప్పితే తప్ప ఈయన వ్యక్తిత్వంని నిజంగా నిరూపించలేని నిస్సహాయులు కొందరున్నారు. కృష్ణంరాజుతో ఆ చిత్రాన్ని నిర్మించాలన్న తలంపు కృష్ణకు కూడా కలిగింది. కానీ, కృష్ణకు కూడా ఎన్. టి. రామారావు తిప్పితేనే తమ్మకంతో తన ప్రయత్నాన్ని విరమించుకున్నాడు. వీటికి కారణాలేవైనా వచ్చిన 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' చిత్రం మాత్రం తెలుగులో కళ్ళ చేయబడింది. అదే విడుదలవుతుంది.

ఎన్నికల సమయంలో రామారావు సినిమాలు

ఎన్. టి. రామారావు చిత్రం 'శ్రీ కృష్ణసత్య' విడుదలైంది ఈయన విశ్వా

"రామరాజ్యం వచ్చింది" విడుదల కావోతుంది! రామారావుకు డబ్బాకొట్టడానికి

మిత్రుడిరా గర్వంతోవున్న "శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి చరిత్ర" చిత్రం త్వరలో విడుదల కావోతుంది. వాహినీ ప్రకాశం నిర్మించి దాదాకాల మైన "రామరాజ్యం వచ్చింది" చిత్రా

నికి మొక్కంవచ్చింది. తమకు చుక్క ముగించుకుంటున్న పంచాయతీలు ఇన్నేళ్ళకాలంలో తెలుగు ప్రజలకు ఎంత ఉపకారం చేశాయో, పంచాయతీ వ్యవస్థలోని లోటుపాటులను సామాన్య మానవుళ్ళు ఎంతగా దెబ్బతిన్నారో, దీనికితోడు కోట్ల రూపాయలతో దేవాలయాలోని పూజారుల వ్యవహారం వరకు ఇటీవలి తెలుగు చరిత్రను తేటతెల్లంగా వివరించే వమ్మలిన రాజకీయ చిత్రం "రామరాజ్యం వచ్చింది"

ఎన్నో సంవత్సరాల క్రితం తయారైన "ఇద్దరుమనకే" చిత్రాన్ని రాజశ్రీ వారు హఠాత్తుగా కొత్తప్రింట్లు వేసి విడుదల చేస్తున్నారు ఇందులో ఎన్. టి. రామారావు, అంజలీదేవి, జానకి కేంగించున్నగుమారు వటించారు. మొత్తంమీద ఎన్నికల సమయంలో ఇంతంతి చిత్రాలు మరికొన్నికూడా విడుదల కానున్నాయి.

ఆదాయపుపన్నుశాఖ హడల్

నటుడైన ఒక్కలు మూవీలేని హీరో కృష్ణ సోదరులు జి. హనుమంతరావు, జి. అదిశేషగిరిరావులమీద ఆదాయపు పన్ను శాఖవారు కోర్టువ్యాజ్యాలు దాఖలు చేయడం సినీ రంగంలో సంచలనం సృష్టించింది.

పైరు బ్రతుకుతుందన్న ఆశ పూర్తిగా పోయింది-

రైతాంగం పరిస్థితి హృదయవిదారకంగా వుంది!

'మూర్ఖాంతి చేపట్టాలి' ప్రయత్నంలో కొన్ని [illegible] ఎలిపోయాయి. ఇంకా ఎకరాల పైరును రక్షించడానికి జిల్లా అధికారులు చేస్తున్న ప్రయత్నం ఫలించకపోవచ్చు. అయినప్పటికీ ఎకరాల పైరును రక్షించడానికి ప్రయత్నిస్తున్నాం అని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి రైతులకు అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్.ఎస్.పాండే రైతులకు హామీ ఇచ్చారు.

ఇప్పటివరకు 4 ట్యాక్టర్లను పెట్టి, నెల్లూరు చెరువులో నీళ్ళు వదులుతున్నారు. అక్కడినుంచి ట్యాంకర్లలో, ట్రాక్టర్లలో నీళ్ళు తీసుకువెళ్ళి పైరును రక్షించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రయోగం సఫలీకృతమైతే 30 వేలఎకరాలలో పైరుకు ఆధారం కలుగుతుందని ఆశ.

పైరేతోపాటు మరొక పంపింగ కార్యం ప్రారంభమైంది. 8 వేల ఎకరాలలో రబీపంటను కాపాడారు. ఇది 11 వేల ఎకరాలకు మించి వుండదని అంచనా. గూడూరు డివిజన్‌లోని 166 గ్రామాలలోనూ దాదాపు 40 వేల ఎకరాలలో పైరుకు తీవ్రనష్టం కలిగిస్తుందని చెప్తున్నారు.

అధికారుల పనే కష్టాన్ని చెప్పారు, కోవూరు కెనాల్‌లోనే ఫలించాల్సి వుంటుంది. ఫీల్డ్ పాయింట్లు పనిచేయక పొలాలలో పంటలను తోడేశారట

తిరుగుబాట్లతో తెలుగుదేశం అతలాకుతలమైపోతూంది!

[illegible] మహానాడు సభ్యులలో, ఎక్కడో ఏదో లోపం జరిగినట్లుంది. లేకుంటే ఇంత జాగ్రత్తగా [illegible] మండలాల ఎన్నికల ముందు ఈ తిరుగుబాట్లేమిటి?

నిన్న మొన్నటివరకు జిల్లాలో తెలుగుదేశం ఒక మేడిపండు. నాయకులు [illegible] కార్యకర్తలలో కదలిక కనిపించేది కాదు. అంతటా అట్టడుగు, అ క్రమశిక్షణ చూస్తే అబ్బా అనిపించేది!

మండలాల ఎన్నికల ప్రకటన ఏ ముహూర్తాన జరిగిందో కాని, తెలుగుదేశం పార్టీ ప్రతిమండలంలో అదిరిపోయే తిరుగుబాటు దెబ్బలు తింటూంది. అసంతృప్తి సెగతో వేడెక్కి వాడిపోతూంది.

అసలు జి.ప్ర.అ. అభ్యర్థి ఎంపికలోనే అంచనాలు తారుమారైనాయి. పార్టీకి మొదటినుంచి పార్టీని కనిపెట్టుకుని, చివరికి మంత్రిగారు చూపిన అరచేతి స్వర్గంలో మునిగిపోయి, ఆఖరినిమిషంలో ఎత్తి కుదేసినట్లు క్రిందపడిపోయిన ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి కక్కలేక, మింగలేక సతమతమైపోతున్నారు. మంత్రిగారి బలవంతంతో, డమ్మీ అభ్యర్థి నామినేషను వేసినప్పటికీ, ఆయనలో ఇంకా ఉడుకు తగ్గినట్టులేదు. ఆయనే ఇప్పటికిప్పుడు బోర్డుతిప్పేసి చెయ్యికి జై కొట్టగలని చెప్పడం తొందరపాటే కాని, సైకిలెక్కి తొక్కడం మాత్రం జరగని పని అని తేలిపోయింది. గూడూరు డివిజన్లో ఎల్లసిరి శ్రీనివాసులరెడ్డి సౌకర్యం ప్రభావం తగ్గించకపోతే కొద్దిగా అయినా వుండదంటారా?

దక్షిణ ప్రాంతంలో మరో అసంతృప్తి శీఘ్ర ప్రధానంగా కనిపిస్తున్నారు. ఈయన నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి కుడిభుజం కావడం ఇంకా విశేషం. ఆయనగారి అలకే ప్రభావం తోటను కదిలించలేక

> **మండల ఎన్నికల ముహూర్తంలో లోపంవుందా?**

పోయినా, చిల్లకూరు మండల [illegible] వర్గం భోగట్టా.

అసలు మంత్రికి ప్రతిష్ఠాకరమైన వాకాడు మండలంలోని తెలుగుసేన చీలువడింది. అభ్యర్థి నన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డికి వ్యతిరేకంగా వాకాడు గ్రామంలోని పచ్చజెండాలన్నీ రంగు మారిపోయాయని వినికిడి.

వెంకటగిరి తాలూకా డక్కిలి పుల్లారెడ్డి సృష్టించిన విప్లవం మూడు మండలాలలో ప్రకంపనలు కల్గిస్తూంది. ఈ ప్రాంతంలో పుల్లారెడ్డి తెలుగుదేశానికి మూల స్తంభంతో సమానం.

రాపూరు నియోజకవర్గంలో అంకయ్య గౌడ్, లక్ష్మీనారాయణుల ఎదురుబాట్లు దారుణంగా [illegible] సర్పంచ్‌లు తెలుగుదేశంపై నిప్పులు కక్కుతున్నారు. పెద్దయ్య అలకతో సైదాపురం మండలం [illegible], కలువాయి మండలంలో ఎద్దు రామయ్య కాంగ్రెస్‌కు జైకొట్టి కనిపిస్తున్నారు. రామయ్యను శాంతపరచడానికి రెండు రాత్రులు మంత్రి, ఆనం సోదరద్వయం, గంగాధర్ జరిపిన చర్చలన్నీ విఫలమైనాయి. జి.వ. కోదండరామయ్యను వేపుక తిప్పట్టు, అధికారుల కంకణం సూత్రం కూడా ప్రస్తావించాడట మంత్రి - అది వెడిసికొట్టింది.

ముత్తుకూరు మండలంలో తెలిసేటట్లు ఎవరూ బయటపడలేదు కాని, లోలోపల పలువురు సర్పంచ్‌లు మండిపడుతున్నారు. వారి ఆగ్రహపు సెగల తాకిడికి తెలుగుదేశం కొంచెం వడలిపోతూంది. నెల్లూరు రూరల్‌లో నరసింహపురం యువకబృందం తిరుగుబాటు, కాంగ్రెస్‌కు పెద్ద ప్లస్ పాయింటు.

ఆత్మకూరు, కావలి నియోజకవర్గాల కలకలం గతవారమే ముచ్చటించాం. మొత్తంమీద జిల్లాలో తెలుగుదేశంపార్టీలో అసంతృప్తి రగలని మండలం లేనే లేదన్నా అతిశయోక్తి కాదు. దీన్ని కాంగ్రెస్‌వారు ఎంతవరకు తమకనుకూలంగా మలచుకుంటారన్నదే బ్యాలెట్ పెట్టెలు విప్పనిదే తెలియదు. ★

VOLTAS Refrigerator



If you want the best

Authorised Distributors

REDDY & REDDY

కలర్, బ్లాక్ అండ్ వైట్ టి.వి.లు

సేల్స్ అండ్ సర్వీస్ - ఆథరైజ్డ్ డీలర్లు

శ్రీదేవి ఏజెన్సీస్

రాయాజివీధి ఫోన్ : 5994 నెల్లూరు.

సాలిడైర్

దక్షిణ భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న టి.వి.



- బిల్ట్ ఇన్ ఢయల్ పట్టర్న్
- బిల్ట్ ఇన్ స్టెబిలైజరు
- వి సి ఆర్ ఏకప్ కనెక్షన్
- అతి తక్కువ ధర





ఇందుకూరుపేట మండల ఓటర్లకు

విజ్ఞప్తి

వ్యక్తి పూజతో భాగస్వాములైన పార్టీ మనకొద్దు

సంకుచిత తత్వంగల పార్టీ మనకొద్దు

దేశ స్వాతంత్ర్య సముపార్జన కొరకు ప్రాణాలొడ్డి విజయం సాధించిన కాంగ్రెస్‌పార్టీ

దేశ సమైక్యత, సమగ్రత, భద్రత కొరకు తన శాయశక్తులా పోరాడుతున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ

ఇందుకూరుపేట మండల అభ్యర్థి అందరికీ అందుబాటైనవాడు, నిరాడంబరుడు, స్వతంత్ర భావాలుగల

బెజవాడ రామచంద్రారెడ్డిగారికి

హస్తం గుర్తుపై

మన ఓటుముద్రవేసి విజయం చేకూర్చుదాం.

—ఇందుకూరుపేట మండల ఇందిరా కాంగ్రెస్ అభిమాన సంఘం.

స్వయంగా రాలేకపోతున్నందుకుమన్నించండి-

నన్ను మీ స్వంతమనిషిగా, మీలో ఒకడిగా భావించండి!

★ ★ ★



నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ అభ్యర్థిగా నేను పోటీ చేస్తున్నాను. ఇందిరమ్మపై అభిమానంతో ఆమె దీన జనోద్ధరణా సిద్ధాంతాలపై ఆకర్షణతో *1978* నుంచి కాంగ్రెస్ సభ్యుడిగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఏ పదవి కోరలేదు, చేపట్టలేదు. జిల్లాకాంగ్రెస్ సంఘం సమష్టి నిర్ణయాన్ని శిరసావహించి ప్రజాసేవా రంగంలో తొలిపొరిగా పాదం మోపుతున్నాను.

ప్రకృతి వైపరీత్యాలతో అంగారిపోతున్న గ్రామీణ ఆర్థికరంగం, అభివృద్ధి అన్న పదమే తెలియని పట్టణ పారిశ్రామిక రంగం, బడులులేని ఊళ్లు, భవనాలులేని బడులు, దారి దొంకలులేని పల్లెటూళ్ళు, త్రాగే నీళ్లకోసం మైళ్లు నడవవలసిన పరిస్థితులు, ఛిన్నాభిన్న మౌతున్న సిటిపొరుదల వ్యవస్థ,.. అసంఖ్యాకమైన ఈ సమస్యల పరిష్కారానికి, నెల్లూరుజిల్లా సర్వతోముఖాభివృద్ధికి రాజకీయాతీతంగా కృషి సల్పాలనే దృఢ సంకల్పంతో, దీక్షతో, పట్టుదలతో మీముందుకు వస్తున్నాను.

పోలింగ్ తేది 11-3-1987

ఈ సందర్భంగా ప్రతి ఓటరునూ స్వయంగా కలవాలని, ప్రతి ఒక్కరితో నా మనసులోని భావోద్వేగం విన్నవించాలని వుంది. కాని సమయం కాందంలేదు. పోలింగు తేది అతి సమీపంలో వున్నందువల్ల స్వల్పవధి కారణంలేదు. కాబట్టి, జిల్లా ప్రజలందరూ ఈ విన్నపాన్నే నా వ్యక్తిగత విజ్ఞప్తిగా భావించి ఆదరించాలని, మీలో ఒకడిగా నన్ను స్వీకరించి, మీ సేవాభాగ్యం కల్పించాలని వేడుకుంటున్నాను.



జె. కె. రెడ్డి

నెల్లూరుజిల్లా ప్రజాపరిషత్
కాంగ్రెస్ అభ్యర్థి